ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 04.06.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిపక్ష ఇండి కూటమి గట్టి పోటీ ఇస్తున్నప్పటికి, బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ మూడవసారి అధికారంలోకి రావడానికి రంగం సిద్ధం అయింది.
2. తెలంగాణలోని 17 లోక్‌సభ స్థానాలకు గాను కాంగ్రెస్ , బీజేపీలు చెరో 8 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి. హైదరాబాద్ స్థానాన్ని ఎంఐఎం తిరిగి కైవసం చేసుకుంది.
3. ఆంధ్రప్రదేశ్ లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి – శాసనసభ, లోక్ సభ ఎన్నికల రెండింటిలోను చారిత్రాత్మక విజయం దిశగా సాగుతోంది.
4. కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధించింది.

**NATIONAL:**

లోక్‌సభ ఎన్నికలలో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ మూడవసారి అధికారంలోకి రావడానికి సిద్ధంగా ఉంది. అయితే ప్రతిపక్ష ఇండి కూటమి గట్టి పోటీ ఇస్తోంది. 543 సీట్లలో 542 స్థానాలకు గాను, NDA 140 సీట్లను గెలుచుకుంది . 154 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఇండి కూటమి 95 స్థానాలను కైవసం చేసుకుని, 103 స్థానాల్లో ముందంజలో ఉంది. ఇతరులు 224 స్థానాల్లో గెలిచి 29 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నారు. గుజరాత్‌లోని సూరత్‌లో బీజేపీ ఇప్పటికే పోటీ లేకుండా విజయం సాధించింది. పార్టీ ఒంటరిగా 128 స్థానాల్లో విజయం సాధించి 114 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. కాంగ్రెస్ 54 స్థానాల్లో విజయం సాధించగా, 44 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ వారణాసి నుంచి, కేంద్రమంత్రి అమిత్ షా గాంధీనగర్ నుంచి గెలుపొందారు. రాయ్ బలేరి , వాయనాడ్ రెండు స్థానాల్లో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ఆధిక్యంలో ఉన్నారు. తెలంగాణ మాజీ గవర్నర్ డా క్టర్ తమిళిసై సౌందర రాజన్ చెన్నై సౌత్

స్థానం నుంచి వెనుకంజలో ఉన్నారు.   పశ్చిమ  బెంగాల్‌లో తృణముల్ కాంగ్రెస్ ఆధిక్యంలో ఉండగా, తమిళనాడులో డీఎంకే ఆధిక్యంలో ఉంది. కీలకమైన ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ   , ఎస్పీ మధ్య గట్టి పోటీ నెలకొంది.

**DESK**

**LEAD TELANGANA:**

తెలంగాణలోని 17 లోక్‌సభ స్థానాలకు గాను కాంగ్రెస్  , బీజేపీలు చెరో  8 స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి. హైదరాబాద్  లో  మజ్లిస్ పార్టీ ముందంజలో ఉంది.  పెద్దపల్లి, జహీరాబాద్, నాగర్ కర్నూల్, నల్గొండ, భువనగిరి, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఆధిక్యంలో ఉన్నారు.  ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, మల్కాజిగిరి, సికింద్రాబాద్, చేవెళ్ల, మహబూబ్ నగర్ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు ఆధిక్యంలో ఉన్నారు.

**DESK**

**MODI-BABU:**

ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ ,  జనసేన,  బీజేపీ లతో కూడిన   ఎన్డీఏ కూటమి ఘన     విజయం సాధించినందుకు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు ప్రధా నమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా అభినందనలు తెలిపారు.  25 లోక్‌సభ స్థానాల్లో కూటమి  అభ్యర్థులు 21 సీట్లు గెలుచుకోగా, YSRCP 4 స్థానాలు గెలుచుకుంది. కూటమిలో టీడీపీ  16, జనసేన-2, బీజేపీ-3 సీట్లు గెలుచుకుంది. అయితే, ఫలితాలు అధికారికంగా ప్రకటించలేదు.

**PN**

**AP-ASSEMBLY:**

ముఖ్యమంత్రి జగన్‌మోహన్  రెడ్డి  నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారాన్ని కోల్పోయింది. మొత్తం   175 స్థానాల్లో టీడీపీ , జనసేన, బీజేపీ కూటమి ఘన విజయం సాధించింది. కూటమి   146 స్థానాల్లో విజయం సాధించి , 19 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. 119 స్థానాల్లో గెలిచిన టీడీపీ 17 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. జనసేన

20 స్థానాల్లో విజయం సాధించగా, 1 స్థానంలో ఆధిక్యంలో ఉంది. బీజేపీ 7 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించ్, ఒక స్థానంలో ఆధిక్యంలో కొనసాగుతోంది. వైసీపీ 8 స్థానాల్లో గెలుపొంది, 2 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. కుప్పంలో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆధిక్యంలో ఉండగా, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పి ఠాపురం నుంచి భారీ మెజారిటీతో గెలుపొందారు. మంగళగిరిలో టీడీపీ నేత లోకే శ్ గెలుపొందగా, హిందూపురంలో టీడీపీ అభ్యర్థి , సినీ నటుడు నందమూరి బాలకృష్ణ హ్యాట్రిక్ విజయం సాధించారు. రాజమండ్రి లోక్ సభ నియోజకవర్గంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి ఆధిక్యంలో ఉన్నారు. వైసీపీ అధినేత , ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పులివెందుల అసెంబ్లీ నియోజక వర్గంలో గెలుపొందగా , పుంగనూరు నుంచి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మినహా మిగిలిన మంత్రులందరూ ఓడిపోయారు. ఆంధ్రప్రదేశ్ కొత్త ముఖ్యమంత్రిగా ఈనెల 9న చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉందని టీడీపీ వర్గాలు తెలిపాయి.

**DESK**

**TDP-SUPPORT:**

దేశంలో మారిన రాజకీయ పరిణామాలతో - తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు , మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు NDA కన్వీనర్ పదవి ని చేపట్టాల్సిందిగా బిజెపి నాయకత్వం ప్రతిపాదించింది. ఏపీ ఎన్నికల బీజేపీ ఇన్‌ఛార్జ్ సిద్ధార్థనాథ్ సింగ్ – చంద్రబాబు నాయుడును ఆయన నివాసంలో కలుసుకున్నారు . ఆయనకు NDA కన్వీనర్ పదవిని ప్రతిపాదిస్తున్నట్లు పార్టీ నాయకత్వం సందేశాన్ని అందించారు. ఈ విషయాన్ని పార్టీ సీనియర్ నేతలతో చర్చించి , 48 గంటల్లోగా తన నిర్ణయాన్ని తెలియజేస్తానని టీడీపీ అధినేత - సిద్ధార్థనాథ్ సింగ్‌కు చెప్పారని టిడిపి వర్గాలు తెలిపాయి.

**SDP**

**CONTONMENT:**

కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికలో మొత్తం 17 రౌండ్ల లెక్కింపు పూర్తయింది. కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గణేష్ తమ సమీప బిజెపి అభ్యర్థి వంశీ తిలక్ పై 13 వేల 206 ఓట్ల మెజారిటి సాదించారు. మూడవ స్థానంలో బిఆర్ఎస్ అభ్యర్థి నివేదిత నిలిచారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతితో కంటోన్మెంట్ స్థానానికి ఉప ఎన్నిక జరిగింది.

**DESK**

**<u>BHONGIR:</u>**

భువనగిరి లోక్ సభ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి సి.కిరణ్ కుమార్ రెడ్డి 2 లక్షల 12 వేలకు పైగా ఓట్లతో గెలుపొందారు. బిజెపి నుంచి బి.నర్సయ్య గౌడ్, బిఆర్ఎస్ నుంచి కె.మల్లేశం ఓటమి పాలయ్యారు.

**PTC**

**<u>CHEVELLA:</u>**

చేవెళ్ల లోక్ సభ స్థానం నుంచి బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి 1 లక్షా 38 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కాంగ్రెస్ నేత రంజిత్ రెడ్డి 2వ స్థానంలో నిలవగా , బీఆర్ఎస్‌కు చెందిన కాసాని జ్ఞానేశ్వర్ 3వ స్థానంలో నిలిచారు.

**<u>కిషన్ రెడ్డి:</u>**

బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ పై 65 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. BRS అభ్యర్థి పద్మారావు 3వ స్థానంలో నిలిచారు.

**DESK**

**<u>నిజామాబాద్:</u>**

నిజామాబాద్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ వరుసగా రెండోసారి విజయం సాధించారు. అరవింద్ కు 1 లక్ష 22 వేల ఓట్ల మెజారిటీ వచ్చింది. కాంగ్రెస్ అభ్యర్థి టి.జీవన్ రెడ్డి రెండో స్థానంలో ఉండగా , బీఆర్ఎస్ అభ్యర్థి బి.గోవర్ధన్ రెడ్డి మూడో స్థానంలో ఉన్నారు.

**PTC**

**MALKAJIGIRI:**

మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ 3 లక్షల 90 వేల ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో హుజూరాబాద్ , గజ్వేల్ నియోజకవర్గాల్లో పోటీ చేసి రెండు స్థానాల్లో ఓడిపోయిన తర్వాత, ఈటెల రాజేందర్ ఈ ఘన విజయాన్ని సాధించారు. కాగా, ఎన్నికల ఫలితాన్ని అధికారికంగా ప్రకటించాల్సి వుంది.

**PTC, RR**

**<u>అసదుద్దీన్:</u>**

ఎంఐఎం హైదరాబాద్ స్థానాన్ని మరోసారి నిలబెట్టుకుంది. పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఐదోసారి గెలిచారు. 3,15,811 ఓట్ల మెజారిటీతో గట్టి పోటీ ఇచ్చిన బీజేపీ అభ్యర్థి మాధవీలతపై ఆయన విజయం సాధించారు. ఒవై సి అంతకు ముందు 2004 , 2009, 2014, 2019లో గెలిచారు.

**డెస్క్**

**<u>మహబూబ్ నగర్:</u>**

మహబూబ్‌నగర్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిపై బీజేపీ అభ్యర్థి డీకే అరుణ 6 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. బీఆర్ఎస్‌కు చెందిన మన్నె శ్రీనివాస్‌రెడ్డి 3వ స్థానంలో నిలిచాడు.

మెదక్:

మెదక్ పార్లమెంటరీ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి నీలం మధుపై 30,000 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

**డెస్క్**

**<u>నాగర్ కర్నూల్</u>**

నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి తమ సమీప బిజెపి ప్రత్యర్థి భరత్ ప్రసాద్ పై 84 వేల 824 ఓట్ల మెజారిటితో గెలుపొందారు. అంతకు ముందు మల్లు రవి 1991, 1998 లో ఈ స్థానం నుంచి గెలుపొందారు.

PTCS

**MAHABUBABAD:**

మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో 22 రౌండ్‌ల కౌంటింగ్ ముగియగా , బీఆర్ఎస్ అభ్యర్థి మాలోతు కవితపై కాంగ్రెస్ అభ్యర్థి బి. బలరాం నాయక్ 3 లక్షల 40 వేల ఓట్లతో ముందంజలో ఉన్నారు. బీజేపీ అభ్యర్థి సీతారాం నాయక్ మూడో స్థానంలో ఉన్నారు.

**DESK**

**ZAHEERABAD:**

జహీరాబాద్ నియోజకవర్గంలో బీజేపీ ప్రత్యర్థి బి.బి.పాటిల్ పై కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కార్ 5 లక్షల 20 వేల పైచిలుకు ఓట్లతో ఆధిక్యంలో ఉన్నారు.

**DESK**

**ALL INDIA RADIO : HYDERABAD**

**REGIONAL NEWS EVENING BULLETIN DATED 04th JUNE, 2024**

**JNR: SDP:BSR PAGE NO: 01.**

**<u>P O P :</u>**

The Passing out parade of 3rd Batch of Agniveers held today at 1 EME Centre, Secunderabad. The Parade was reviewed by Brigadier Prashant Bajpai, Commandant, 1 EME Centre and a total of 280 Agniveers were passed out. The Basic Military Training of Third Batch of Agniveers of Corps of EME for the year 2023-24 commenced on 01 November 2023. During the POP Agniveers were presented medals by the Commandant, 1 EME Centre for outstanding performance in Academics, Physical fitness and Overall Best in Merit. 07 PN

**<u>MODI-BABU: ( revised)</u>**

Prime Minister Narendra Modi and Union Minister Amit Shah congratulated the TDP Chief Chandra Babu Naidu on the grand victory of NDA alliance (TDP/Janasena/BJP) in Andhra Pradesh. Out of 25 Lok Sabha seats the